# రక్షణ అడగలేదు.. హక్కులు సాధించారు!

## మహిళా సమానత్వానికి బాటలు వేసిన అంబేద్కర్‌కు కడారిగూడెంలో వినూత్న నివాళి

**వర్ధన్నపేట/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
మహిళలకు రక్షణ అంటే కేవలం రాఖీ కట్టించుకోవడమేనా? వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తిని అన్నయ్యగా గుర్తించడం కాదా? రక్షాబంధన్ సందర్భంగా వర్ధన్నపేట మండలం కడారిగూడెంలో జరిగిన కార్యక్రమం ఈ ప్రశ్నలను ఆలోచింపజేసింది. ఎంజేఎస్ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో మహిళలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాఖీలు కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.
మహిళలను వంటింటికే పరిమితం చేసిన కాలంలోనే వారికి సమానత్వం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం అంబేద్కర్ పోరాడారని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఓటు హక్కు, విద్య, ఉద్యోగం, కార్మిక, రాజకీయ, ఆస్తి, వివాహంవిడాకులు వంటి హక్కుల విషయంలో మహిళలకు సమాన అవకాశాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.
రాఖీ అంటే కేవలం రక్షణకు గుర్తు కాదు. హక్కుల కోసం నిలబడిన వ్యక్తికి కృతజ్ఞత తెలిపే బంధం



కూడా అని రంజిత్‌కుమార్ అన్నారు. మహిళలు స్వేచ్ఛగా, సమానత్వంతో, ఆత్మగౌరవంతో జీవించే హక్కుకు బలమైన పునాది వేసిన అంబేద్కర్‌ను మహిళా లోకం ఎప్పటికీ అన్నయ్యగా, మార్గదర్శిగా గుర్తుంచుకుంటుందని తెలిపారు.
అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళా సమానత్వ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజిత, రాధిక, కొమరమ్మ, రజిత, టినా, రవళి తదితరులు పాల్గొన్నారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

### ముని్సపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

**వర్ధన్నపేట/ఆగస్టు 28(జర్నలిస్ట్ వార్త);**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణికి ఆయన సోదరి పులిశెరి సరోజన రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ సారంగపాణి మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆత్మీయత, అనురాగం, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తోబుట్టువుల మధ్య ప్రేమాభిమానాలు ఎప్పటికీ చెరిగిపోవన్నారు. తనకు రాఖీ కట్టి ఆశీర్వదించిన సోదరి సరోజనకు హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో తోబుట్టువుల మధ్య ప్రేమానురాగాలు మరింత బలపడాలని, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.









# రాఖీ కట్టిన విద్యార్థినులు.. రూ.1.50 లక్షల సాయం

**దామరచర్ల/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
రక్షాబంధన్ సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) వేడుకల్లో పాల్గొని విద్యార్థినులతో రాఖీలు కట్టించుకున్నారు.
విద్యార్థినులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినులను ఆశీర్వదించి, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుర్ర నాగునాయక్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్‌తో కలిసి ఎమ్మెల్యే ఈ మొత్తాన్ని పాఠశాల




నిర్వాహకులకు అందజేశారు.గురుకుల విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని బీఎల్ఆర్ తెలిపారు. రక్షాబంధన్ స్ఫూర్తితో ప్రేమ, బాధ్యత, పరస్పర గౌరవం వంటి విలువలను



పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థినులతో కలిసి రక్షాబంధన్ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక నొప్పికి మెదడులోనే “బ్రేక్“..

## స్టాన్‌ఫోర్డ్ శాస్త్రవేత్తల పరిశోధనలో కొత్త ఆశలు

**అమరావతి, ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
సంవత్సరాల తరబడి వేధించే దీర్ఘకాలిక నొప్పితో బాధపడేవారికి వైద్య శాస్త్రం కొత్త ఆశను చూపిస్తోంది. మెదడులో నొప్పికి కారణమయ్యే సంకేతాలను గుర్తించి, వాటిని విద్యుత్ ప్రేరణతో అడ్డుకోవడం ద్వారా తీవ్రమైన నొప్పిని నియంత్రించవచ్చని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ప్రతి వ్యక్తి మెదడులోని నొప్పి వ్యవస్థను ప్రత్యేకంగా మ్యాపింగ్ చేసి, దానికి అనుగుణంగా చికిత్స అందించే ఈ నూతన విధానం వైద్య రంగంలో ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఈ పరిశోధన వివరాలు ‘బ్రెయిన్ స్టిమ్యులేషన్‘ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.
స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యూరో సర్జన్ వివేక్ బుచ్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధనను చేపట్టింది. తీవ్రమైన ముఖ నొప్పితో (ట్రైజెమినల్ సంబంధిత నొప్పి) బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులపై ఈ ప్రయోగాత్మక చికిత్సను పరీక్షించారు. ఇందులో భాగంగా, వారి మెదడులో తాత్కాలికంగా ఎలక్ట్రోడ్లను అమర్చారు. కొన్ని రోజుల పాటు మెదడులోని వేర్వేరు ప్రాంతాలలో విద్యుత్ ప్రేరణ ఇచ్చి, నొప్పికి సంబంధించిన నాడీ సంకేతాలు ఎక్కడ, ఎలా ఉత్పన్నమవుతున్నాయో మ్యాపింగ్ చేశారు. అనంతరం, ఆ నిర్దిష్ట ప్రాంతంలో లక్షిత విద్యుత్ తరంగాలను పంపి నొప్పి సంకేతాలకు ‘బ్రేక్‘ వేశారు.
సాధారణంగా గాయం కారణంగా వచ్చే నొప్పి (అక్యూట్ పెయిన్) గాయం నయమవ్వగానే తగ్గిపోతుంది. కానీ దీర్ఘకాలిక నొప్పి (క్రానిక్ పెయిన్) అలా కాదు. గాయం



మానిపోయినా, మెదడు మరియు వెన్నుపాములో కలిగే మార్పుల వల్ల ఇది నెలల తరబడి, ఏళ్ల తరబడి కొనసాగుతుంది. దీనికి చికిత్సగా డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (ఐడీూ) పద్ధతి అందుబాటులో ఉన్నప్పటికీ, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. ఎందుకంటే, నొప్పికి సంబంధించిన నాడీ వ్యవస్థ ఒక్కో వ్యక్తిలో ఒక్కోలా ఉంటుంది. అయితే, ఈ కొత్త విధానంలో ప్రతి వ్యక్తి మెదడుకు ప్రత్యేకంగా మ్యాపింగ్ రూపొందించి చికిత్స అందించడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని పరిశోధకులు తెలిపారు.
ఈ అధ్యయనంలో పాల్గొన్న ముగ్గురిలో ఒకరికి పెద్దగా ఉపశమనం లభించలేదు. కానీ, మిగిలిన ఇద్దరు మాత్రం నొప్పి నుంచి గణనీయమైన ఉపశమనం పొందారు. వారిలో ఒకరైన 40 ఏళ్ల మహిళకు, పరీక్షల అనంతరం శాశ్వత ఇంప్లాంట్లు అమర్చారు. చికిత్స తర్వాత 6 నెలలకు, ఏడాదికి కూడా తన నొప్పి చాలా వరకు తగ్గిపోయిందని ఆమె పరిశోధకులకు నిరంతరం తెలియజేస్తున్నారు. ఫలితాల పట్ల సంతృప్తి చెందిన రెండో వ్యక్తి కూడా త్వరలోనే శాశ్వత ఇంప్లాంట్ చేయించుకోవాలని యోచిస్తున్నారు.
ఇది చాలా తక్కువ మందిపై జరిపిన ప్రాథమిక దశ పరిశోధన మాత్రమేనని, దీనిని విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి మరిన్ని అధ్యయనాలు అవసరమని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఏదేమైనా, ఇప్పటివరకు చికిత్సకు లొంగని మొండి దీర్ఘకాలిక నొప్పి కేసులకు ఈ వ్యక్తిగతీకరించిన మ్యాపింగ్ విధానం ఒక సరికొత్త మార్గాన్ని చూపుతుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి



**వర్ధన్నపేట/ఆగస్టు 28(జర్నలిస్ట్ వార్త)::** వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి జెండా ఎగురవేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్‌పీఎస్ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ పెంపు కోసం ఉద్యమించిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు. వికలాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా దండోరా ఉద్యమం కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.6 వేల పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు చాడ కరుణాకర్ మాదిగ అధ్యక్షత వహించారు. తాటికాయల సతీష్‌బాబు జెండా ఎగురవేశారు. తుమ్మల స్వరూప, తుమ్మల సునీల్, రవి రెడ్డి, చిట్టూరి రాజు, ఎల్లయ్య, శ్యామ్, దామెర కొమురయ్య, బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల కోసం మరో పోరాటం

### పెన్షన్ పెంపు కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి గంగారపు శ్రీనివాస్ మాదిగ



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**వికలాంగుల పెన్షన్ పెంపు కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ సమీపంలో విహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు ఆధ్వర్యంలో శుక్రవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. ఒకప్పుడు వికలాంగులను కుటుంబ సభ్యులు, సమాజం పట్టించుకోని దుస్థితి ఉండేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో మందకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి వారిని ఏకతాటిపైకి తీసుకొచ్చారని తెలిపారు. నిరంతర పోరాటాల ఫలితంగా వికలాంగులకు పెన్షన్ సాధించారని చెప్పారు.రూ.500గా ఉన్న పెన్షన్‌ను రూ.2 వేలకు, అనంతరం రూ.4 వేలకు పెంచేలా ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. పెన్షన్ అందడంతో వికలాంగులను కుటుంబ సభ్యులు ఆదరించే పరిస్థితి కొంతవరకు ఏర్పడిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పెన్షన్‌ను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ డిమాండ్ సాధన కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టే భవిష్యత్ ఉద్యమాల్లో వికలాంగులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సింగరపు పవన్ మాదిగ, గౌరవ సలహాదారు చిలక రాజు మాదిగ, విహెచ్పిఎస్ మండల నాయకుడు సోంపల్లి పవన్ కళ్యాణ్, కొట్టే బాబు, చిలుక శోభ, బొడ్డు సులోచన, ఐలమ్మ, చిలుక విజయ్, చిలుక పవన్, బుర్ర శివ, శంకర్, ప్రకాష్, వనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ జన్మదిన వేడుకలు



**తల్లాడ/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అనంతరం షేక్ జమాల్ ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ జమాల్ మాట్లాడుతూ.. మల్లవరం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని ఆకాంక్షించారు. కిరణ్‌కుమార్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా మహేష్, మాజీ సర్పంచ్ గొల్లగూడెం గుండ్ల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దుగ్గిదేవర రవీందర్, కుప్పాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధం మరువలేనిది

**ఎల్కతుర్తి/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరీమణులు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.పుట్టినింటి బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి వారి ఆయురారోగ్యాలను ఆకాంక్షించారు. అన్నదమ్ములు సైతం సోదరీమణులకు కానుకలు అందించి ప్రేమాభిమానాలను చాటుకున్నారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి రోజున అన్నదమ్ములకు రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతలు ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు.



## మాసాని మరియకు మార్కెట్ చైర్మన్ వెంకటయ్య నివాళి



**పర్వతగిరి/ఆగస్టు 28(జర్నలిస్ట్ వార్త);**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాసాని యాకూబ్ సతీమణి మాసాని మరియ ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె చిత్రపటానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాసాని మరియ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల గౌరవం.. భద్రతకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి



**జమ్మికుంట/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
రక్షాబంధన్ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆత్మీయతకు, అనురాగానికి, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్ఆర్6 న్యూస్ రిపోర్టర్ తిప్పారపు రవి అన్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
రాఖీ కట్టడం ఒక్కరోజు ఆచారంగా మిగలకుండా ఆడబిడ్డల గౌరవం, భద్రత కోసం జీవితాంతం అండగా నిలవడమే రక్షాబంధన్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత కోసం సమాజం మొత్తం సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

### అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక.. రక్షాబంధన్



**వీణవంక/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):** అన్నాచెల్లెళ్ల అనుబంధం అనిర్వచనీయమైనదని, ప్రేమానురాగాలకు, ఆప్యాయతకు, నమ్మకానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. చిన్ననాటి అల్లరి, ఆటపాటల నుంచి జీవితంలోని కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలిచే అన్నాచెల్లెళ్ల బంధం ఎంతో ప్రత్యేకమైనదన్నారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి వారి క్షేమాన్ని ఆకాంక్షిస్తారు. సోదరులు సైతం తమ సోదరీమణులకు అండగా ఉంటామని భరోసా ఇస్తారు. ఈ పవిత్రమైన బంధం కలకాలం కొనసాగాలని, ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆప్యాయతల రాఖీ

### పిడమర్తి రవికి రాఖీ కట్టిన సరికొండ రమణమ్మ



**తల్లాడ/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు పిడమర్తి రవికి తల్లాడ మట్టమ్మ హోటల్ అధినేత సరికొండ రమణమ్మ రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తల్లాడకు వచ్చిన రవిని ఆమె ఆప్యాయంగా పలకరించి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా సోదరభావంతో రాఖీ కడుతున్నట్లు రమణమ్మ పేర్కొన్నారు. అదేవిధంగా హోటల్‌లోని మహిళలంతా రవికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి విశిష్టతను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మోదీపై అసభ్యకర పోస్టు.. బీజేపీ ఫిర్యాదు




**కేసముద్రం/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):** ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన దివంగత తల్లిదండ్రులను ఉద్దేశించి ఫేస్‌బుక్‌లో అసభ్యకర, అవమానకర పోస్టులు పెట్టిన కేసముద్రం పట్టణానికి చెందిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ క్రాంతి కిరణ్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రధానిపై రాజకీయ విమర్శలు చేయడం వేరు, వ్యక్తిగతంగా దూషించడం వేరని అన్నారు. దివంగత మహిళను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ఇలాంటి అభ్యంతరకర పోస్టులు సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. సదరు వ్యక్తి గతంలో 'ఆపరేషన్ సిందూర్'ను విమర్శిస్తూ భారత సైన్యానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టినట్లు ఆరోపించారు. సోషల్ మీడియాలో పదేపదే అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, కన్వీనర్ బోగోజు నాగేశ్వరచారి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పూర్ణకంటి భాస్కర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు భూక్య విజయ్, సీనియర్ నాయకులు భూక్య బాలు నాయక్, లెంకలపల్లి శ్రీనివాస్, వెలిశాల సవీణ్, బచ్చు లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖాసిం, ముదిరెడ్డి మురళీధర్‌రెడ్డి, బానోత్ రాము, కొప్పుల వరుణ్, వేల్పుల ఐలయ్య, వల్లాల అనిల్, ఏబీవీపీ మండల కన్వీనర్ నునావత్ గణేష్, భూక్య సందీప్, బానోత్ సురేందర్, భూక్య కోటి, లెంకల గణేష్‌రెడ్డి, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**తల్లాడ/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం నూతన సాంకేతికతతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేస్తోంది. ఇందులో భాగంగా తల్లాడ మండలానికి వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం నూతన విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిందన్నారు. లబ్ధిదారులు కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మండల మాజీ జెడ్పీటీసీ మూకర ప్రసాద్, కంచపోగు వెంకటేశ్వరరావు, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా మీడియా అధ్యక్షుడు నారపోగు ప్రసాద్, నున్న శ్రీనివాసరావు, రేగల శీను తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లకు..ఆగస్టు 31 వరకే ఛాన్స్.

### ఎంపీడీఓ వై.దీపిక.



**బయ్యారం/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త);**
అర్హులైన పేదలు,బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్త పెన్షన్లు అందించనుందని బయ్యారం మండల ఎంపీడీఓ వై.దీపిక అన్నారు. ఈ పింఛన్ల కోసం ఆగస్టు 31 వరకు మాత్రమే అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయనవసరం లేదని స్పష్టం చేశారు. గడువులోగా దరఖాస్తు చేసిన వారికి కొత్త పెన్షన్లు అందనున్నాయని ఆమె తెలిపారు. డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, గీత,నేత కార్మికులతోపాటు తలసీమియా,సికిల్ సెల్ అనీమియా,హీమోఫీలియా రక్త సంబంధిత వైకల్య బాధితులకు కూడా దివ్యాంగుల కేటగిరీలో పింఛన్లు అప్లై చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.

## పెద్ద చెరువు నీటిని పంటలకు విడుదల చెయ్యడం సాధ్యం కాదు.-ఇరిగేషన్ శాఖ



**బయ్యారం/ఆగస్టు 28.(జర్నలిస్ట్ వార్త);**
బయ్యారం పెద్ద చెరువు గతంలో మునుపెన్నడూ లేని విధంగా ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేక చెరువు నిండలేదని రాబోయే నీటి కష్టాలను అధిగమించేందుకు బయ్యారం చెరువు నీటిని పంటలకు విడుదల చేయడం సాధ్యంకాదని మండల రైతులకు ఇరిగేషన్ శాఖ డీఈ నాగార్జునసాగర్ తెలిపారు. శుక్రవారం మండల రైతులు బయ్యారం చెరువు నీటిని ప్రస్తుత పంటలకు విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా డిఈ నాగార్జున సాగర్ మాట్లాడుతూ అరుతడి పంటలకు కూడా ఈ ఖరీఫ్,రబీ పంట కాలంలో నీరు విడుదల సాధ్యంకాదని తెలిపారు. తొందరపడి రైతులు ఎవరు చెరువు నీరుపై ఆధారపడి పంటలు సాగు చేయవద్దని సూచించారు. సాగు చేసి రైతులు నష్టపోవద్దని తెలిపారు. సూపర్ ఎల్నినో ప్రభావంతో మండలంలోని తాగునీటి ఇబ్బందులు అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి,ఏఈ పృథ్వి,మండల రైతులు నంబూరి మధు,కలింగ రెడ్డి,రామకృష్ణారెడ్డి, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల గౌరవం.. భద్రతకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి





**జమ్మికుంట/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):** రక్షాబంధన్ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆత్మీయతకు, అనురాగానికి, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్ఆర్6 న్యూస్ రిపోర్టర్ తిప్పారపు రవి అన్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టడం ఒక్కరోజు ఆచారంగా మిగలకుండా.. ఆడబిడ్డల గౌరవం, భద్రత కోసం జీవితాంతం అండగా నిలవడమే రక్షాబంధన్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత కోసం సమాజం మొత్తం సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**కేసముద్రం/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
కేసముద్రం మండల పీఏసీఎస్ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం కేసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్‌రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయి, ప్రశాంత్‌రెడ్డి, శోభన్‌నాయక్, నేరళ్ల శ్రీనివాస్, గోపాల శ్రీనివాస్‌రెడ్డి, సుంచు సూరయ్య, బుర్ర కుమార్‌స్వామి, పట్ల వెంకన్న, చింతకుంట్ల రవి, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరీమణుల చేత రాఖీ కట్టించుకున్న విజయ్‌బాబు



**సత్తుపల్లి/ ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త):**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు సోదరీమణులతో రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణుల చేత రాఖీ కట్టించుకుని వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. సోదరీమణులు చూపిన ప్రేమ, ఆప్యాయతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందం ఎల్లప్పుడూ నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

### -కేసు నమోదు చేసిన ఎస్ఐ.

**బయ్యారం/ఆగస్టు 28 (జర్నలిస్ట్ వార్త);** బయ్యారం మండలంలోని బాలాజీ పేట గ్రామంలో ఈనెల 20న గుగులోత్ ఈరు(45) మద్యం మత్తులో ఇంట్లో పత్తి చేనుకు కొట్టేందుకు తీసుకువచ్చిన గడ్డి మందును తాగాడు. అతనికి వాంతులు కావడంతో గమనించిన భార్య, కుటుంబ సభ్యులు వెంటనే అతడిని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు. మృతుని కుమారుడు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు.

## బయ్యారంలో ఘనంగా రాఖీ పౌర్ణమి.





**బయ్యారం/ఆగస్టు 28(జర్నలిస్ట్ వార్త);** బయ్యారం మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకొన్నారు. అక్కా చెల్లెల్లు,అన్నదమ్ముల ప్రేమానురాగాల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ రోజు అక్కా చెల్లెల్లు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తీనిపించుకొని ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు. మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఇతర గ్రామాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం కూడా రాఖీల దుకాణాల్లో అమ్మకాలు కొనసాగినట్లు వ్యాపారులు తెలిపారు. రాఖీలు కట్టిన తమ అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు నూతన వస్త్రాలు,కానుకలు సమర్పించి ఆనవాయితీని చాటుకున్నారు.

